# విప్రోదీక్ష

"ఉషశ్రీ"

చైత్రశుద్ధ నవమి.

వసంతశ్రీ సుషమాంగియై పులకిస్తున్నది వాసంతి.

చూతకేతకీ కుందమందార చందన సింధువార కరవీర మల్లికా మాలతీ సాలహింతాలాలు అంకురించి, పల్లవించి, కోరకించి కుసుమిస్తున్నవి.

చూతాంకురాస్వాద కషాయ కంఠ అయిన కోకిల స్వామి పంచమ స్వరం సుమసౌరభాలతో వచ్చి సర్వేంద్రియాహ్లాదం కలిగిస్తున్నది.

యౌవనం మొగ్గ తొడిగిన దేవయాని మాలతీ నికుంజప్రాంతస్థ సరోవర తటాన గుమ్మటంలా పెరుగుతున్న బాల సహకార తరు శాఖపై వ్రాలిన పిక దంపతుల సరస సల్లాప సంగీత సంగీతాన్ని ఆకస్తున్నది.

ఉదయారుణ రోచులలో సిగ్గు తెరచాటుకు నిష్క్రమించే ఉషశ్రీ శోభలు దేవయాని స్మితవదనంపై ఆశారేఖలను స్పష్టాస్పష్టంగా చిత్రించినవి. ఆకంఠ విశాలములయినవి దేవయాని కన్నుతామరలు. నునుసిగ్గు దొంతరల కిలకిలలకు కనులలో మిలమిలలాడు నైగనిగ్యము.

రూపకల్పన చేసినది

నెరకంట చూసినది

అరకంట చూసినది.

ఒక కంట చూసినది.

క్రీగన్ను బరపినది.

దేవయాని గుండె సిగ్గుతో నిండిపోయినది.

కరవీర శాఖల నీడలలో ఆడుపావురము ప్రియుని చుట్టూ గిరగిర తిరుగుచున్నది. దాని కువకువ ధ్వని దేవయాని చెవులలో సంగీతమయినది. ఆమె గుండె జివ్వన లాగినది.

అవ్యక్త వేదనా వలయానిలములు ఆ సుమ హృదయమును గిజగిజలాడించి కలవరపరిచినవి.

అంతలో....

జారిన వల్లెవాటు సరిజేసి,

రేగిన ముంగురులవైపు కదలిన వామహస్తము అజ్ఞాతముగ బాల సహకార శాఖపై వ్రాలినది, ఆలంబనార్థియై.

ఆ సమయాన కిందికి దిగిన ఆమె చూపులకు నవవక్షోజ వికాసము ఆమెకే ఆశ్చర్యము కలిగించినది. మిలమిల మెరిసెనామె కనుపాపలు.

దేవయాని అరుణాధరములు విచలితములవుతున్నవి.

అపరిచిత వాంఛా సమాకృషమవుతున్నది మనస్సు.

ఒకే ఒక వేడి నిట్టూర్పు దేవయాని నాసికాగ్రమునుండి వెలువడినది. కొనసాగి సొంపుదీరిన ముక్కు చివర ముత్యంలా నిలిచింది చిరు చెమట. దూరదూరాలకు సాగినవామె చూపులు.

బాలభాను బింబసదృశ తేజోవదనం మీద బ్రహ్మవర్చస్సు మూర్తీభవిస్తున్నది. ఉంగరాలు తిరిగిన శిరోజాలు భుజములపై విశ్రాంతి తీసుకొంటున్నవి. కొనసాగి వంపు తిరిగిన నాసిక, విశాల ఫాలం, మహోజ్వల భవిష్యత్తును సూచించే గుండ్రని కన్నులు ... ఆ విశాల వక్షంపై చీనాంబరం లాస్యం చేస్తున్నది. పాదాలపై క్షీరాబ్ధి ధోవతి చిందులు త్రొక్కుతున్నది.

వామ భుజాగ్రసీమనుండి దక్షిణ కటిస్థలంవరకూ సాగిన యజ్ఞోపవీతం ...

అప్రతిహత దివ్యాస్త్రంలా వస్తున్న వ్యక్తిని పరిశీలించే దేవయాని మనో మానస సరోవరంలోని భావరాయ హంసి రెక్కలు విచ్చి :

కచుడు- బార్హస్పతి

అని గుసగుసలు పోయినది నిన్నటి సాంధ్యవేళ దేవ నారదులు పలికిపోయిన వాక్యాల స్మృతితో.

ఆషాఢ ప్రథమ దివసాంతవేళా విహాయసవీథీ విహరిత కాలాం బోధరోద్భూత సౌదామినీమాలా సదృశభ్రమణ వేగంతో చలించే కచుని పదములు 'ఠ'క్కున ఆగినవి.

ఆగిన కచునివైపు దరహాస ధవళితములయిన దేవయాని కనులు కదలినవి.

కదలిన దేవయాని పద్మహస్తములు ముకుళించి అంజలి ఘటించినవి. అంజలి ఘటించిన దేవయాని ఆశించినట్లు ఆశీర్వదించలేదు, ఆచార్య సూనుడు.

ఆచార్య సూనుని నిర్లిప్తత దేవయాని గుండెలో చురుక్కున గ్రుచ్చుకుంది.

"ఆచార్య శుక్రుల ఆశ్రమానికి అంతేవాసిగా వస్తున్న అమర గురుపుత్రుణ్ణి బార్హస్పతిని ...".

"ఆచార్య శుక్రుల అనుంగు పుత్రి దేవయాని అభివాదం చేస్తూన్నది, ఆశీర్వదించండి!" అని చిరునవ్వు నవ్వి తల వాల్చినట్లు వాల్చినది.

"అధ్యయన దీక్షితునికి ఆశీర్వాదాధికారం ..."

అని అపరిసమాప్త వాక్యంతో అడుగు నడపబోయిన కచుని ఉరఃస్థలంపై దేవయాని దక్షిణపాణి తలం నిరోధసూచకంగా నిలిచింది.

నిలిచినవాడయినాడు కచుడు.

దేవయాని కలకంఠం పలికింది.

చలించినాడు కచుడు.

విచలించింది కచుని మనస్సు.

సుడిగాలి దెబ్బతిన్నది కచుని హృదయపల్లవము.

"అవరోధాలు దీక్షా పరీక్షలు!"

దేవయాని పల్లవాంగుళులను తన పాణితో తప్పింప జూచినాడు.

వ్యర్థమయినది కచుని యత్నము.

ముకుళిత పాణిపద్మములో బిగిసితివా అంగుళులు.

ఆమె ఆర్ద్ర నయనములాశా గీతములను ప్రసారించుచున్నవి.

ఆమె క్రీ బెదవి కచుని అధరద్వయమువైపు నడచుచున్నది.

పరాఙ్ముఖుడైనాడు కచుడు.

ఎదురు తిరిగినది దేవయాని.

పరమబ్రహ్మచర్యా దీక్షితుడు ఆంగిరసుడు దేవయానిని ప్రక్కకునెట్టి ముందడుగు వేసినాడు.

"ఆచార్య పుత్రి ఆగ్రహం అధ్యయనానికి

అవరోధంగా భావించలేని మహా జ్ఞానీ ..."
తారాస్థాయిలో పలికి పకాల్న నవ్వినది.

వన మయూర క్రేంకారంలా వచ్చిన హాసం కచుని కర్ణములలో సింహగర్జనలా ప్రతిధ్వనించినది.

ఆ బ్రహ్మచారి పదములలో చలనశక్తి క్షీణించినది.

ఆచార్యపుత్రి

అంతర్వాణి హెచ్చరించినది.

విలవిలలాడినది మనస్సు.

వెనుదిరిగి నిలబడినాడు.

"అసురాచార్యుని ఏకైక పుత్రిని!"

వాక్కులో అహంకారం, వదనంలో అమాయకత్వం, కనుబొమలపై కర్కశత్వం, కనులలో లాలిత్యం, పెదవులపై క్రౌర్యం, నునుబుగ్గ సొట్టలలో చిరుహాసం ప్రదర్శించింది ముగ్ధ దేవయాని.

చలితపద విన్యాసం,

విచలిత వక్షోజ వికాసం,

లోచన చలన విలాసం,

అధరాంచల హాసం,

ఆమె సర్వసర్వస్వం కచుని ఉచ్ఛ్వాస నిశ్వాసలనే బంధించినవి.

దేవయాని

ఆనందాశ్చర్య భయోద్రేకములు నినదించినవా శబ్ద సంపుటిలో.

దేవలోకం వీడ్కోలిచ్చే వేళ వివరించి ఉంటుంది.

ఆచార్య శుక్రుని ఏకైక పుత్రి ...

అరకంటి చూపులో అల్లలాడిన సిగ్గు. పైటచెంగు వ్రేలికి మెలితిరుగుతూన్నది. ఎడమకాలి బొటన వ్రేలు శ్రీకారాలు దిద్దుతున్నది.

అతని మనస్సీమపై స్మృతి తరంగములు వక్రభంగములవుతున్నవి. కనుల ఎదుటనున్న రాజహంసి దేవయాని మనోమానసంలో పల్లటీలు కొడుతున్నది.

'ఔను ఔను' అనలేదు కచుడు.

కచుడే అనినాడు.

"అపరిచిత వ్యవహారములపై ఆసక్తి అవి ఆసన్నమయినప్పుడు ఎంతటి బుద్ధికుశలతనూ పనిజెయ్యనీదు!"

కచుని దక్షిణపాణిని తన వామహస్తంలోకందిస్తూ అన్నది.

ఈ వ్యత్యయానికి కచ వటుడింతింతైనాడు.

ఉషశ్రీ కలం కంటే.. గళం ఆకాశవాణి ద్వారా తెలుగువారికి సుపరిచితం.

ఈ కథ 7.8.57 ఆంధ్రప్రభ సచిత్రవారపత్రికలో ప్రచురితమైనది.

అడుగులు పడుతున్నవి. కచునికి తడబడుతున్నవి.

"మనం ఆచార్యుల దగ్గరకే వెడుతున్నాం కాదూ!" అనగలిగినాడు.

అననుభూతమయిన అనుభవాలను ఆలోచించుకొంటూ ఆనంద నౌకావిహారం చేసే దేవయానికి కచుని వాక్యం వినబడనేలేదు. ఆ స్పర్శలో మహా బ్రహ్మచర్య దీక్షితుని స్పర్శలో ఆమె నవయౌవనాంగాలు పులకరింతలతో పలకమారుతున్నవి.

"దేవయానీ!"

ఈ పిలుపుకు కిలకిల నవ్వే దేవయాని కన్నులెత్తి చూచినది.

"మనం ఆశ్రమానికే వెడుతున్నాం కాదూ!"

ఆమె చేతిని విడిచి అడిగినాడు.

ఉలిక్కిపడ్డది.

కలతపడ్డది.

కన్నుల నీరిడినది.

పులుకు పులుకున చూచినది.

చురుక్కున నడిపినది కన్నులను.

"ఏమంటున్నారు స్వామీ?"

వీణ తీగలే కదిలినవి; విచిత్ర భావపరంపరలనే రేపిన దా స్వరం. అంతలో కిలకిల నవ్వులతో, కేరింతాలతో ఏటివార నుండి వచ్చే చెలికత్తెలు ఆమె గొంతులో మొగలి ముళ్లే గ్రుచ్చినారు.

"వచ్చేవాళ్ల నడగండి!" అన్నదో, లేదో పరిసరాలలోని నికుంజాలలోకి జారిపోయింది దేవయాని.

ooo

"ఆచార్యులకు ఆంగీరసుడు బార్హస్పతి అభివాదాలు!"

ఉత్తరీయాన్ని నడుముకి చుట్టి సాష్టాంగప్రణామమొనర్చినాడు కచుడు.

ప్రాతఃసంధ్యా దీక్షనుండి కనులు విచ్చుతూన్న ఆచార్య శుక్రులు : "మనోభీష్ట సిద్ధిరస్తు!" అని ఆశీర్వదించారు.

"ధన్యోహం!"

"ఆచార్యుల ఆశీర్వాక్యం అమోఘం!"

పులకిత హృదయుడై పలికినాడు కచుడు.

ఆచార్య శుక్రులు నిండుకనులతో చూచి మనో నేత్రముతో అంతేవాసి అంతరంగాన్ని అనుశీలించి కనుబొమ విసరి నవ్వినారు.

జ్ఞానభిక్షార్థికి ఆశ్రమ ప్రవేశవేళ ఆచార్యుని ఆశీర్వచనం వినా ఆశించదగిన దేమి?

"ఆచార్య ఈ అంతేవాసి మీ పదసేవాంకితుడు."

వ్యాఘ్రసనాసీనుడయిన ఆచార్య శుక్రుని పార్శ్వాన కుశాసనంపై పద్మాసీనుడై తల వాల్చి పలికినాడు.

"ఆచార్య వాణి అసత్యం పలకదు. అయినా ... అంతేవాసికి అవరోధాలు అనేకాలు. అభ్యసించే విద్యకూ ఆగమించే అవరోధాలకూ సంబంధం ఉండదు. అసురాచార్యాశ్రమానికి సాగనంపుతూ దేవగురువు లిది విస్మరించరే...!"



## గుట్టుచప్పుడు కాకుండా ...

సినిమా ఫ్లాపయితే ఆ బాధ ఎలా ఉంటుందో 'ఇరువర్', 'దిల్‌సే'ల ద్వారా మణిరత్నంకి బాగా తెలిసివచ్చినట్లే ఉంది. కోట్లాది రూపాయలు పోసి తీసిన ఈ రెండు సినిమాలూ బాక్సాఫీసు దగ్గర బోల్తాపడడంతో ఈయనగారి పరిస్థితి అయోమయంగా మారింది. అందుకే ఎలాంటి పబ్లిసిటీ లేకుండా తాజాగా మరో సినిమాను ప్రారంభించేశాడు. దాని పేరు 'అలై పాయుదే'. అంటే 'అలలు ఎగసెనే' అని అర్థం. నిర్మాతలెవరూ తన ఛాయలకు రాకపోవడంతో కాబోలు తన సొంత బానర్ 'మద్రాసు టాకీస్'పై దీనిని నిర్మిస్తున్నాడు. మాధవన్ అనే కొత్త కుర్రాణ్ని హీరోగా పరిచయం చేస్తూ, షాలినిని హీరోయిన్‌గా పెట్టాడు. ఈ షూటింగ్ ప్రస్తుతం చెన్నైలో గుట్టుచప్పుడు కాకుండా జరిగిపోతోంది.

ఎల్.

## ఇదొక విచిత్రం!

సినిమా తారలు షూటింగ్ లేనప్పుడు ఇంట్లో ఎలా గడుపుతారన్న విషయం గురించి చాలామంది ఆలోచిస్తూంటారు. కొంతమంది హీరోయిన్లను ఇదే ప్రశ్న వేస్తే సాహిత్యం చదువుతామనో, డ్రెస్ డిజైనింగ్ చేసుకుంటామనో అబద్ధాలు చెపుతూంటారు. కానీ పవన్ కళ్యాణ్ మాత్రం ఇలాంటి సమాధానం చెప్పకపోవడం విశేషం! ఇంతకీ ఈయన ఖాళీగా ఉంటే తనతో తానే కబుర్లు చెప్పుకుంటాడట! తనకు తానే జోక్స్ చెప్పుకుని తనలో తానే నవ్వుకుంటాడట! అసలు ఎడంచేత్తో ఎవరూ పని చేయరెందుకు? అని ఆలోచించి ఆ చేత్తోనే పని చేయడానికి ప్రయత్నిస్తూంటాడట. మొత్తానికి భలే విచిత్రమైన మనస్తత్వమే మరి!

ఎల్



అరచేతి వెనుకభాగంతో, తర్జనితో కోరమీసం పైకెత్తుతూ పలికి లేచినాడు ఆచార్య శుక్రుడు.

"సమస్కంధుల వ్యూహాలు!"

నవ్వక నవ్వినాడు కచుడు.

"ఆశ్చర్యం లేదు. దేవాచార్యుని మేధ ఇంత సాహసిస్తుందని నాకు తెలుసు... కానీ ....

"పిపాసువుకు శీతలోదక ప్రదానం చేయటం గార్హస్థ్య ధర్మం. అలానే విద్యా తృష్ణతో విచ్చేసినవారికి, విజ్ఞాన భిక్షనీయటం ఆశ్రమాలకూ, ఆచార్య పీఠానికీ విధి. ఆశ్రమాలలో దేవాసుర భేదం లేదు.

"దేవేంద్ర సచివసూనుడు అసురామాత్యుని అంతేవాసిగా వచ్చి శుష్కహృదయంతో తిరిగిపోవటం ఆచార్య శుక్రులకే అవమానకరం!" అట్టహాసం చేసి ఆగినాడు.

పొంగిపోయినాడు ఆంగిరసుడు.

ఆచార్య శుక్రుని దక్షిణపాణి అంతేవాసి శిరస్సుపై వాత్సల్య భావముద్రను ముద్రించినది.

ఏ తద్భావ ప్రవాహ శీతల లహరీ స్నాతుడయిన కచుడు దీర్ఘ యాత్రాగత శ్రమను విస్మరించి చిరునవ్వు జల్లినాడు సంతృప్తితో. ఆచార్య శుక్రుని భుజములు సగర్వముగ స్పందించినవి.

కచుని ప్రవేశ వార్తయే అసుర నగరముల కల్లోల కారణమయినది. ఆచార్య శుక్రులు తన ఆశ్రమంలోనే కచునికి ఆవాసం ఏర్పరచటం, బార్హస్పతిలో బృహస్పతినే (ఆత్మావై పుత్రనామాసి) దర్శించి గర్వపడటం అసుర జన మహాసాగరంలో ఉల్లోలకల్లోలాలకు హేతుభూతవాతములయినవి.

స్థితిగతులను ప్రాథమిక దశలోనే పరిశీలించే సంకల్పంతో అసుర సచివమండలి అభిజ్ఞ పారిషదులతోఅత్యవసర సమావేశం జరిగించినది.

'మన జాతి భూత, వర్తమాన, భవిష్యత్తులు ఆచార్య శుక్రుని అక్షీచలనంపై ఆధారపడివున్నవి. మన అభ్యుదయానికి అనవరతాంతరాయాలు కలిగించే దేవతలకు ప్రధాన సచివుడూ, ఆచార్యుడూ అయిన బృహస్పతి ఏ దుస్సంకల్పమూ లేకుండా బార్హస్పతిని బలవద్విరోధి ఆశ్రమానికి విద్యాభ్యాసానికి పంపడు!' ఈ అభిప్రాయాన్ని ఆమోదించడానికి అసుర జనతాపరిషత్తు కాలవ్యయం చేయలేదు. కచుని యత్నం పరిపూర్ణ శంకాముద్రను పొందింది. సచివ మండలి అధ్యక్షతన కర్తవ్య నిర్ణయం చేయకుండానే సమావేశాన్ని ముగించింది. జరిగిన విషయాన్ని పరిశీలించటం వినా ఇదమిత్థమనే నిర్ణయం జరపకపోవటం అసుర యువకులలో అసంతృప్తికి అంకురార్పణ చేసింది. మందిర ద్వారం దాటే పెద్దలవైపు కొరకొర చూచినారు యువవీరులు. సాహసపూర్ణ నిర్ణయాలు ఎదిరికంటే తమకే ప్రమాదాలయిన సన్నివేశాలు. ఆ దృశ్యాలు సచివుల కనులలో ప్రతిఫలించినవి.

ఆలోచించినారు రక్షోవీరులు. అంతు చిక్కలేదు.

మీమాంస సాగించినది అసుర యువ మేధావి మండలి. ఆద్యంతాలు మాత్రం అందలేదు.

బ్రహ్మవిద్యకోసం ఆంగిరసుడు అసురాచార్యుని ఆశ్రయించడం. బృహస్పతి ఏ సంకల్పంతో పంపాడు?

ఒకరి కను లొకరి కనులను చూచినవి. చూచువాని కనులలోని అసంతృప్తియే యెదుటవాని కనుపాపలందు ప్రతిబింబించుచున్నది.

యువకులు ఆలోచనను అధఃకరించి ఆచరణకే అగ్రపీఠం ఇచ్చి ఆచార్యాశ్రమం వైపు నడిచారు.

అనుమానాన్ని అధఃకరించే ప్రమాణాన్ని ప్రతిపాదించలేకపోతున్నది వారి తార్కిక శక్తి.

"ఆచార్య పుత్రిని వలచి రాలేదు గదా!" నూనూగు మీసాలవాడు బెదురుతూనే అన్నాడు.

"అసంభవం! ప్రేమ వ్యవహారాల కోసం బార్హస్పతి అమరావతి వీడి రానవసరం లేదు!" నడివయసువాడు సింహగర్జన చేశాడు.

◆◆◆

శర్మిష్ఠ కబురంపినది.

నిశ వెక్కిరించింది.

మదయంతి పలుకరించినది.

సంధ్య చక్కిలిగింత లుంచినది.

కుహూ ఎగతాళి చేసినది.

సినీ వాలి కందుక క్రీడకాహ్వానించినది.

దేవయాని మౌనముద్ర వీడలేదు. ఆశ్రమమును వీడలేదు వచ్చినవారిని చూడనేలేదు.

స్వర్గలోకములోని వింతలూ, విశేషాలూ విన్న ఆమెకు కచుడే స్వర్గధామమయినాడు. ఆ భోగముల వలెనే కచుడామె కల్లంత దూరముననే ఉండిపోవుచున్నాడు. నిరంతర లక్ష్య సాధనాయత్తయత్న చిత్తుడయిన కచునికి దేవయాని తలంపే లేదు. ఆచార్యా దేశాచరణమే అతనికి విధి. కచునికన్య చింత లేదు. దేవజాతి భవిష్యత్తు తన అరచేతనున్నదని కచుడు మరచిన నిమేషము లేదు. అతని కనులముందు పితృపాదు లొకవంక, దేవేంద్ర ప్రభువులొకవంక ఆశాగీతములతో ప్రత్యక్షమవుతున్నారు.

దేవయానికి రాత్రి కన్ను మూత పడదు. పగటి పూట అడుగు గడప దాటదు.

ఆ హృదయపద్మ మాతనిని బంభరముగా బంధింపగోరుచున్నది.


ప్రాతస్సంధ్యావందనాదులు నిర్వర్తించుకుని వచ్చి అనుష్ఠానంలో ఉన్న ఆచార్యుని పార్శ్వభాగాన ఆసీనుడయిన కచుని :

"బార్హస్పతీ!" అని పిలిచినది కలభాషిణి దేవయాని.

ఉలిక్కిపడి తిరిగిన కచుని దేవయాని సుందర నయనద్వయం ఆహ్వానించింది. రోజులు గడుస్తున్నవి. గడుస్తున్నవి రోజులే కాదు, మాసాలే నడుస్తున్నవి. ఆలోచించాడు కచుడు.

ఋతుచక్రమే క్రిందుమీదవుతున్నది కాని అధ్యయన దీక్షనిచ్చుటలేదు ఆచార్యులు.

"దేవయాని ... ఆచార్య శుక్రుల ఏకైక పుత్రి ... శుక్రాచార్యునికి దానిమీద తీరని మమకారం ... ఆమె సఖ్యం మన కృషికి ..." అని నవ్విన పితృపాదుల వాక్యాలు మనోవీథిలో మసలినవి మసలునంతలో మానస ముప్పొంగినది. సదన పద్మమే ప్రఫుల్లమయినది. దేవయాని పద్మ




నేత్రములు విప్పారినవి. ఆమె తనువే హేమలత అయినది.

"దేవయానీ!"

సాదరానురాగ పూరిత కంఠంతో, దరహాసిత ధవళ కాంత్యుద్దీపిత వదనంతో సమీపించాడు. తుషార వర్షమయినది హేమలత; సంతోష సాగర శీకరాలతో ఆర్ద్రమయిపోయిన దా హృదయము.

తల వాల్చినదా లత.

కచుడు చలించి,

"గురుపుత్రీ! ఏమి ఆజ్ఞ?" అని శిరసు వంచి దోయిలించినాడు.

దేవజాతి భవిష్యత్తు బ్రహ్మచర్య దీక్ష..

కచుని లగ్నమునకు పట్టిన ఈ శుభార్గళ మనుక్షణ మాతనిని పరామృశించుచునే యున్నది.

"వసంత సరోవరంలో వికసించే కలహారాలతో క్రీడా కందుకం కట్టి పెట్టనా!" అని అడుగు కదిపినాడు.

"నా కన్నుల్లో అంతకు మించిన ఆకాంక్షలు కనిపించటంలేదూ, ఆచార్య బృహస్పతి సూనులకు?"

"గురుపుత్రీ!"

ఒక్క క్షణం మౌనదేవి సామ్రాజ్యం సాగింది.

"బ్రహ్మచారిని, విద్యాదీక్షుడను, ఆచార్య శుక్రుల ..."

"అంతేవాసివి!" దేవయాని కంఠంలో ఆడు పులులు గాండ్రించినవి. ఆమె కనులలో ప్రళయ సౌదామినులు మెరసినవి. ఆమె ముకుపుటాలలో నల్లత్రాచులే బుసకొట్టినవి.

కదలలేదు కచుడు. కచుని పెదవి మెదలలేదు.

దేవయాని కనులలో ఎర్రజీరలు జారినవి.

"పితృపాదుల అనుష్ఠానాని కింకా వ్యవధి ఉంది. ఇంతలో జలక్రీడ సాగించి వద్దాం!" జారిన వల్లెవాటు ఎగురవేస్తూ అన్నది.

"బ్రహ్మచారికి నిషేధాలేవో తెలీనిదానవు కాదు!"

"ఆచార్య పుత్రి ఆజ్ఞావహేళన విధి కాబోలును."

"విధి నిషేధాలను తెలిసికోవటానికి అభ్యంతరం లేదు ... కానీ ..."

"కనకనే చెప్తున్నాను. నీకు సామాన్య ధర్మాలే తెలుసు. విశేషాపద్ధర్మాలు ...."

"ధర్మ నిర్ణయంలో అబలల హృదయ చాంచల్యం ...."

"చంచల హృదయంతోనే స్వాగతమిస్తున్నాను!"

అతని కపోలాలను స్పృశిస్తూ, ఎదురు రొమ్ముపై నునుసొట్ట బుగ్గలనుంచబోయినది.

"గురుపుత్రీ ...!"

మారు పలక్క, పల్కనీక ఆచార్యుని సమీపించాడు. సమాధినుండి కనులు విచ్చుతూన్న ఆచార్య శుక్రుని ప్రశాంత విశాల నయనాలు కచుని హృదయమును శీతల మొనర్చినవి.

♦♦♦

శరత్సంధ్యారాగాలు వసంత సరోవరంలోని అరుణ పద్మాలకు అలంకార రచన సాగిస్తున్నవి. ఆశ్రమ పరిసరాలనుంచి వెలువడే హోమధూపం సంధ్యాదేవి పైనేసుకునే మేలి ముసుగులా జాలువారుతున్నది. పురివిప్పి నెమలి ఠీవిగా మాలతీ నికుంజప్రాంతంలో ఉన్న వల్మీకంవైపు సాగుతూన్నది. గున్నమావి గుబురుల్లో ఇరికి కూర్చున్నవి పారావతాలు; విశ్రాంతి తీసుకుంటున్న శరన్మేఘ శకలాల్లా, భార్గవుని పార్శ్వభాగాన ఉండే బార్హస్పతివైపు చూచే దేవయాని కనుపాపల్లా మెరుస్తున్నవి తారకలు. వికసించిన అడవి మల్లెల వాసనలు ఆశ్రమానికి అల్లంత దూరాన నిలచిన దేవయాని నాసాగ్రాన్ని పరిమళ మిళితం చేస్తున్నవి.


గారంగా పెరిగే కిశోరహరిణము చెంగు చెంగున వచ్చి జారి వ్రేలాడుతూన్న చీనాంశుకోత్తరీయాన్ని లేత పెదవులతో పట్టి లాగినది. దేవయాని కా దృష్టి లేదు. పాదాంగుళులను మూజూడసాగినది. చకిత అయినది దేవయాని. తన పాదాలపై కచుని చేతివ్రేళ్లు నర్తిస్తున్నవనుకొన్న దేవయాని నిరాశతో హరిణకిశోరము నెత్తికొని, గుండెకు హత్తుకుంటూ ఆశ్రమాన్ని సమీపించింది.

ప్రాంగణంలో తల వాల్చుకొని నిలబడిన కపిలగోవును చూచిన దేవయాని హృదయము జిలజిలలాడినది. దిక్కులు చూచినది. కపిలతో వెళ్లిన కచుని జాడ లేదు.

కంటనీరు తిరిగినది. పాదములు గజగజలాడినవి. కపిల మూపుపై చేయివేసి

## మొదటేది, రెండోది

మీకు స్టార్‌గా రాణించాలనుందా? ఆర్టిస్టుగా గుర్తింపు తెచ్చుకోవాలనుందా? అని నాగార్జునను అడిగితే ఒక్క క్షణం ఆలోచించాడు. "స్టార్‌గా ప్రేక్షకులకు వినోదాన్ని అందివ్వడమనేది నా మొదటి కర్తవ్యం. వాళ్లకి కావలసింది అందిస్తేనే స్టార్‌గా ఎక్కువ కాలం ఉంటాం. ఇక డిఫరెంట్ కారెక్టర్‌లు చేసి నన్ను నేను నిరూపించుకోవడమనేది రెండోది. నాకైతే ఇలాంటి అద్భుతమైన పాత్రలే చేస్తూ, సినిమా చరిత్రలో మిగిలిపోవడం ఇష్టముండదు!" అన్నాడు. అంటే అర్థం ఏమిటి? స్టార్‌గా రాణించాలనే కదా! పాపం... 'అన్నమయ్య' తర్వాత ఈ స్టార్‌కి సరైన హిట్టే లేదు. 'స్టార్'టింగ్ ట్రబులేమో!



ఎల్.

నిమిరినది. తల యూచి సంతసించలేదు కపిల. ఆమె కనులనుండి జారిన కవోష్ణ బాష్ప కణములు కపిల మూపుపై నిలిచినవి; కపిల కనుగొలకులలో రెండు బిందువులు నిలిచినవి.

సంధ్యాదీక్ష నుండి లేచి వచ్చిన ఆచార్య శుక్రుడు కపిలనూ, అనుంగుపుత్రినీ అనురాగపూర్వకంగా దగ్గరకు తీసుకోబోయినాడు.

తలవంచి నమస్కరించలేదు దేవయాని. గ్రీవము నాడించలేదు కపిల. చిరునవ్వు లొలయించలేదు దేవయాని. తల పైకెత్తి గంగడోలం దీయలేదు కపిల.

చలించినది రాక్షస సచివుని మనసు. ద్రవించినది అసురాచార్య హృదయము. ఆలోచించినాడు భార్గవుడు. భార్గవుని ఆలోచనా తైక్ష్ణ్యద్యుతులలో దేవయాని హృదయమందధివసించిన బార్హస్పతి ప్రకాశించినాడు.

ఆయన కనులు కించిదార్ద్రము లయినవి. తల ప్రక్కకు త్రిప్పినాడు. కపిల తల వంచినది వంచినట్లే ఉన్నది. దేవయాని గళం గద్గదస్వరాన్ని బంధించలేకపోతున్నది.

ఆచార్యుని క్రాంతనేత్రము కచుని చూచినది.

నిలబడిన దేవయాని నిలబడే ఉన్నది. కపిల తల వాల్చియే ఉన్నది. అంతలో తిరిగి వచ్చిన ఆచార్యుని వెనక నిలబడిన కచుని నిశ్వాసము కపిల కనులలో కాంతినీ, దేవయాని హృదయములో శాంతిని ప్రసరింపజేసినది. ఆచార్యుడు ఆలోచనామగ్న మనస్కుడై ఆశ్రమ ప్రాంతస్థ వటతరుచ్ఛాయాచ్ఛాదిత వేదికవైపు నడిచినాడు.

కచుడు నవ్వలేదు. నవ్వకపోలేదు దేవయాని...

♦♦♦

కార్తీక బహుళ అమావాస్యనాడు వేకువవేళ భూపాల రాగలితో శారదాదేవి ఆలపించిన స్వాగత గీతంతో ప్రవేశించిన హేమంత సామంతుడు శిశిర సీమంతిని నుదుట ఉషస్తుషార తిలకముంచి నిష్క్రమించినాడు. మామిడి చివుళ్లతో, మల్లిమొగ్గలతో మాల కట్టి పంచమ స్వరముతో వాసంతి ప్రవేశించిన దొకానొక ఉషోదయమున.

రంగురంగుల పూల రంగవల్లులు తీర్చిదిద్దినవి హేమలతవోలెనున్న దేవయానిచే ప్రోది సేయబడిన లతలు... కానీ దేవయాని దృష్టి అటు మరలనేలేదు. శుకపిక సంతతుల కిలకిలస్వనములామెను చేరలేదు. సంతస వసంత హంసి ఆమె మనోమానసమున రెక్కలు విచ్చి విహరింపలేదు.

సరోవర తటాన నిలబడిన దేవయాని చూపులు సుదూరమునకు సాగినవి. ఆమె చూపుల కెదురుకోలేకున్నవి సంధ్యారుణ కిరణములు. ఆమె ఆర్ద్ర నయనములా సాంధ్యకాంతులలో ఇంద్రధనుస్సులను వెలయించినవి. దేవయాని చూపులలోని తీక్ష్ణతకు సంధ్య తప్తహృదయిని అయినది. ఘర్మజలబిందువులుగా నక్షత్రములుదయించసాగినవి.

దేవయాని నిశ్వసించినది. నిశ్వసించిన దేవయాని కనుబొమల కుదుళ్లలోని చిరుచెమట బిందువులు కన్నులలో పడి చురుక్కుమనిపించినవి. కనులు మూసినది.

మూసిన కనులు మూయకుండ తెరుచుకొన్నవి.

తెరచుకొనునంతలో కొంగు కనుల నొత్తినది.

ఒత్తునంతలో మరల కన్ను లార్ద్రములయినవి.

ఆర్ద్రనయనాలతో ఆశ్రమమువైపు తిరిగినది.

తిరిగిన దేవయాని సువర్ణ తనువల్లి విలయవేళా సముద్భూత ప్రచండానిలవేగ తీవ్రతా సంచలన సంక్షుభిత, సాగర తరంగ తాడిత సైకత తటాంచలస్థ బాల రసాలము వలె నున్నది.

సమాధి వీడి వచ్చిన ఆచార్య శుక్రుడు కన్నబిడ్డను చూచి కంట తడిపెట్టినాడు. ఆయన మనసు ఆమె హృదయము నాకర్షించినది. ఆమె హృదయము కచుని మనసు నలరించ జూచుచున్నది. కాదనలేదు కన్న తండ్రి. జాతి జాతినే సమూల నాశనం చేయటానికి సంకోచించని రాక్షసామాత్య హృదయం, ఆజన్మ వైరి కుమారుని ప్రేమిస్తున్న కుమార్తె మీది మమకారాన్ని త్రోసి పారేయలేకపోయింది. రక్తసంబంధ బంధం! చిట్టి తల్లిని కన్న గుండె చివుక్కుమన్నది.

శంకించాడు శుక్రాచార్యుడు. శంకా సంకుచిత బీజాలను నిక్షేపించి పోయినాడు దేవర్షి నారదుడు. శంకించిన శుక్రాచార్యుని హృదయం సంకుచితము కాలేదు. సంతోష తరంగితమే అయినది.

'దేవాసురాచార్య పుత్రపుత్రీ సంబంధ సాన్నిహిత్యం పరస్పర వైరభావ నాశనానికి దోహదం చేయకపోతుందా' అనుకున్నాడు, అంతేనా ...

భార్గవుని మ్రోల నిలిచి బార్హస్పతి
ఆచార్య దేవోభవ!
అనటం సామాన్య యోగమా!

ప్రతిభాశాలికి సహజమయిన అహంకారం ఆచార్య శుక్రుని వరించకపోలేదు. శుక్రాచార్యుని హృదయంలో దేవయానిపై వాత్సల్యం అవధుల నతిక్రమించినది.

అసంతృప్త హృదయంతో, సజల నయనాలతో మనోగతభావ పరంపరను ప్రతిబింబిస్తూ ఎదుట నిలిచిన కన్నతల్లిని గుండెలకు హత్తుకున్నాడు. శిరస్సుమీదనుంచి చేయి జార్చి వెన్ను నిమిరినాడు.


"ఔనమ్మా! బార్హస్పతి రాలేదు.
వాడి మయూఖముల్
గలుగువాడపరాంబుధి గ్రుంకె
..." అంటూనే అంతర్దృష్టి సారించాడు.

అతల, వితల, సుతల, రసాతలాది పాతాళాలలో, భూలోక, భువర్లోక, జనోలోక, తపోలోకాది సత్యలోకాలలో కచుని జాడ లేదు.

అంతర్దృష్టిని అంతర మొనర్చినాడు.

అంతలో ఆయన కనులనుండి భయానక విస్ఫులింగము లెగసినవి. దశదిశలను ప్రకంపింపజేయు శబ్దము వెలువడసాగినది.

అధ్యయనార్థియై అమరావతినుంచి ఆగమించిన అమాయక బాలకుని హతమార్చి భస్మావశేషాన్ని మద్యంలో మిళితం చేసి ఇచ్చినా



## ఆశ్రమంలా ...

గ్లామర్ హీరోయిన్‌గా రంభ బాగానే సంపాదించుకుంది. కాబట్టే మద్రాసులో పెద్ద భవంతిని కట్టుకుని ఇంటి ఓనరైపోయింది. గృహప్రవేశాన్ని చాలా ఆర్భాటంగా చేయమని అందరూ చెప్పినా కూడా, ఎంతో సింపుల్‌గా చేయడానికే తన వాళ్లు నిర్ణయించుకున్నారని, అందుకే అందరినీ పిలవలేకపోయానని అంటోంది రంభ. స్టార్ హోటల్ రేంజ్‌లో ఇల్లు కట్టుకుంది కదాని ఇది మీ టేస్ట్ ప్రకారం తయారైనదేనా? అని అంటే, దానికి సమాధానం చెప్పడం మానేసి, "మా ఇల్లు రాజభవనంలా ఉండటం నాకు అసలు ఇష్టముండదు. ఆశ్రమంలా ఉండటమే నాకు బాగా ఇష్టం!" అంటోంది ఎటు వైపో చూస్తూ. రంభ సొగసరే కాదు, గడసరి కూడానన్నమాట!

ఎల్.

గ్రహించలేని ప్రమత్తతను కలిగించే సురాపానం శుక్రాచార్యుని శాసనంగా నేటినుండీ మేధావులకు నిషేధం. ఒక్కసారి పండు గడ్డము దువ్వుకుని నవ్వినాడు.

'ఈ రూపంగా మృతసంజీవని విద్యోపదేశం చేసే సావకాశాన్ని రాక్షసులే కలుగజేసి బార్హస్పతికి మేలే చేశారు!' అన్నదే శుక్రాచార్యుని నవ్వుకు భాష్యం.

అవసర కృత్య నిర్వహణం చేసి, పరమాణురూపంలో ఉన్న కచుని ప్రబోధించి పద్మాసనాసీనుడయినాడు.

ఆశా ప్రపూర్ణ నయనాలతో నిరీక్షిస్తున్నది దేవయాని. ఆమె లే హృదయము వలపుల బావికేత మెత్తనిది.

అంతలో దేవయాని నయన తారకలు కచచంద్రుని చూచి సిగ్గుపడినవి.

ఆచార్య గర్భంలో అభ్యసించిన మృతసంజీవనీ మంత్రోపాసనతో ...

ఉచ్చారణ దక్షుచేత నభిహితమయిన శబ్దంలా లేచాడు ఆచార్య శుక్రుడు.

కనులు విప్పుతూనే కచ దేవయానుల వైపు దరహాస సుషమా నయనాలతో చూచినాడు.

కచుడు దీక్షా పరిపూర్తి నందిన సంతృప్తచిత్తంతో గురు దక్షిణగా అంజలి ఘటించాడు.

సిగ్గు దొంతరల కాంతులు దేవయాని కనులలో విలవిలలాడి, బుగ్గలపై కదలియాడి కచుని కలవరపరిచినవి.

♦♦♦

చైత్రశుద్ధ నవమి :

ఆచార్యుని అభ్యనుజ్ఞ పొంది అమరావతివైపు అడుగు వైచే కచునికి స్వాగతమీయ వచ్చినది ఉషశ్రీ.

వసంత సరోవర తటాన మల్లికా నికుంజప్రాంతాన గుమ్మటంలా పెరిగిన బాల సహకార తరుశాఖపై చేయూని నిలబడినది దేవయాని. ఆషాఢ ప్రథమ దివసాంత వేళా విహాయసవీథి విహరిత కాలాంబోధరోద్భూత సౌదామనీ మాలా సదృశదీప్త భ్రమణవేగంతో పరిక్రమించే కచుని పదములను చూచే దేవయాని కనులనుండి జారే కన్నీటి కణాలు ఆమె పాదాలమీది పారాణీ రేఖలను కరగిస్తున్నవి. కచుడు కనుచూపు దాటినాడు.

దేవయాని కనుల నీరింకుచున్నది.

ఆమె పాదాలపై పారాణి రేఖలు మిగిలిపోయినవి.

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

♦



## ఫటాఫట్ ఫోటోగ్రాఫర్!





రోమ్‌లోని రినో బారిల్లరీ వృత్తి ఫోటోగ్రఫీ. ప్రముఖులైన హాలీవుడ్ స్టార్స్ ఫోటోలు తీసి పత్రికలకు అమ్మడం యితను చేసే పని. అయితే తమ ఫోటో తీయటానికి చాలామంది స్టార్స్ యిష్టపడరు. కొందరైతే ఆ కారణంగా బాడీగార్డ్స్‌ను కూడా పెట్టుకున్నారు. తమను ఫోటో తీసినందుకు అనేకమంది స్టార్స్ యితని మీద అనేక రకాలుగా రియాక్ట్ అయ్యారు. సోఫియా లోరెన్ బాడీగార్డ్ యితని మీద బక్కెట్టెడు ఐస్ వాటర్ కుమ్మరించాడు. రష్యన్ నటి సోనియా రొమనోఫ్ యితని మొహం మీద ఐస్ క్రీమ్ చల్లింది. 1963 నుంచి యిప్పటి దాకా కనీసం 160 సార్లు యిలా యితని మీద దాడి జరిగింది. మొత్తం 70 కెమేరాలు ఇతను పోగొట్టుకున్నాడు- స్టార్స్ బాడీగార్డ్స్ యితని కెమేరాలను లాక్కోవటంతోనో, లేదా పగలగొట్టటంతోనో. పీటర్ రేయాన్ యితన్ని చితగ్గొడితే ఇరవై రోజులపాటు హాస్పిటల్లోవున్నాడు. ఇతను తీసే ఫోటోలన్నీ అలాంటివే మరి! ఉదాహరణకు పీటర్ రేయాన్ రహస్యంగా తన గర్ల్ ఫ్రెండ్‌తో వెళితే రెస్టారెంట్‌లో వాళ్లిద్దర్నీ కలిపి ఫోటో తీశాడు. 1969లో రోమ్‌ను సందర్శించిన ఆవాగార్డెల్స్‌ను యితను యిలాంటి సందర్భంలోనే ఫోటో





తీయటంతో, యితన్ని కాలితో ఒక్క తన్ను తన్ని మాట్లాడకుండా వెళ్లిపోయిందా స్టార్.

హాలీవుడ్ స్టార్స్ రోమ్‌కు వచ్చిన సంగతి యితనికి వాళ్లు బస చేసే హోటల్స్ నుంచీ, ప్రయాణికుల జాబితా నుంచీ అందుతుంటుందికొంత రుసుముకు. ఎలిజబెత్ టేలర్‌ను ఆమె రహస్యప్రియుడితో ఫోటో తీస్తే ఆమె షాంపేన్ గ్లాస్‌లోని షాంపేన్ యితని మొహం మీద పోసేసింది. అయినప్పటికీ తనకు నచ్చిన ఈ వృత్తిని మానేయలేదు బారిల్లరీ!

ఎం.ఊహ